విషయము నెం. 171 ఆర్.సి.నెం.187/87/ఎఫ్4

విషయము:- భూ అధిగ్రహణం - వుడా - అనకాపల్లి పట్టణము - బ్లాకు నెంబరు - 1 - సర్వే నంబర్లు 366/2 నుంచి 409/1 వరకు ఎ.0.35943 స్క్వేరు ఫీటు - 80 అడుగులు ఇన్నర్‌రింగు రోడ్డు కోసం ప్రతిపాదించిన - భూ అధిగ్రహణము - మినహాయింపు గురించి.

—

విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ తీర్మానం నెంబరు-83, తే.25-7-80దీ ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజపత్రము తే.17-3-92 లో సర్వే నంబర్లు 366, 367, 368, 371, 375, 376, 377, 378, 379, 380, 383, 385, 386, 403 నుంచి 409లో 0.35943 చ.అడుగుల స్థలమును అనకాపల్లిలో 80 అడుగుల ఇన్నరు రోడ్డు నిమిత్తం డి.ఎన్. పబ్లికేషను జరిగినది.

ఈ స్థలము 5ఎ విచారణలో అబ్జక్షను పిటిషనులో, భూ అధిగ్రహణ అధికారి, తన రిపోర్టులో, ప్రస్తుతం ఉన్న 30 అడుగుల రోడ్డు ఇరువైపుల పక్కా బిల్డింగులు వున్నవనియు, వాటి ధర రూ.80.00 లక్షలకు పైబడి ఉండుననియూ, అందుచేత భూ అధిగ్రహణము చేసే ముందు ఇనస్పెక్షను చేసి సరైన నిర్ణయం తీసుకొనవలెనని కోరిరి.

భూ అధిగ్రహణ అధికారి రిపోర్టును క్షుణ్ణముగా పరిశీలించుట జరిగినది. ప్రస్తుతం ఉన్న రోడ్డు 30 అడుగుల నుంచి 35 అడుగుల వరకూ ఉన్నది, కాని దానిని 80 అడుగుల రోడ్డుకోసం ఐ.డి.ఎస్.ఎమ్.టి స్కీములో ప్రతిపాదన జరిగినది. ప్రస్తుతం ఉన్న గ్రౌండు పొజిషన్ ప్రకారం చాలా భవంతులు (పక్కా మరియు సెమీ పక్కా) 30 అడుగుల రోడ్డు ఇరువైపుల భూ అధిగ్రహణము లో కలిగి యున్నవి. అవియేకాక పేద ప్రజల పూరిల్లు కూడా కలిగియున్నవి. వాటి విలువ 80 లక్షల రూపాయలు పైబడి యున్నవి. ప్రస్తుతం విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ ఆర్థిక పరిస్థితి, ఇంత మొత్తమును భరించుకొనే స్థితిలో లేదు. పైగా ఈ అంశము అతి ముఖ్యమైనది కాదు. రింగు రోడ్డు నుంచి రైల్వే స్టేషను వరకూ ఈ రోడ్డులో ట్రాఫిక్ ఎక్కువగా యున్నది. రైల్వే స్టేషను నుంచి చాలా రోడ్లు కలిగి యుండుట వలన ట్రాఫిక్ రద్దీని ఈ ప్రక్క రోడ్లు తగ్గించగలవు. అందుచేత ఈ 80 అడుగుల రోడ్డులో ప్రతిపాదించిన భూ అధిగ్రహణము మినహాయింపు కొరకు ప్రతిపాదించుట జరిగినది.

పై నుదహరించిన కారణముల మూలమున సర్వే నంబర్లు 366, 367, 368, 371, 375 నుంచి 380, 383, 385, 386, 403 నుంచి 409 వరకూ గల 0.35943 చ.అడుగుల స్థలమును అనకాపల్లి పట్టణము లో భూ అధిగ్రహణము నుంచి మినహాయింపు నిమిత్తం వుడా బోర్డు ముందుంచడమైనది.

విషయము నెం. 171 ఆమోదించబడినది.